# తిరువూరు పోలీస్ స్టేషన్లో సస్పెక్టెడ్ - రౌడీషీటర్ల ఇక్కట్లు

**- మానవ హక్కుల పరిరక్షణ - ప్రజా సమితి**
**- ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా!**




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,ఏప్రిల్. 12**

తిరువూరు పోలీస్ స్టేషన్లో సస్పెక్టెడ్,రౌడీ షీటర్ల ఇక్కట్లు

తిరువూరు పోలీస్ స్టేషన్లో ఆదివారం వచ్చిందంటే మండల నలుమూలల నుండి సస్పెక్టెడ్ షెటర్లు.రౌడీ షీటర్లు పోలీసు అధికారుల ముందు కౌన్సిలింగ్ నిమిత్తం హాజరు కావలసి ఉంది ఆ నేపథ్యంలోనే ఆదివారం,12/4/2026.వ తేదీ ఉదయం 10.గంటలకు మండలాల నలుమూలలు అదేవిధంగా నగర పంచాయతీ పరిధిలో ఉన్న షీటర్లందరూ తిరువూరు పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు.ఆ సమయంలో అక్కడ ఏమి జరుగుతుందో చూద్దామని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా వచ్చారు.

ఆ నేపథ్యంలోనే సమయం మధ్యాహ్నం,1:00 దాటిన గాని కౌన్సిలింగ్ ఇచ్చే అధికారులు రాకపోవడంతో ఎండకుమాడుతూ వడగాలలో ఉంటూ కనీసం తాగటానికి మంచినీళ్లు కూడా లేకుండా ఇబ్బందులు పడుతున్నామని సస్పెక్టెడ్ మరియు రౌడీ షీటర్లు మెహర్ బాబాతో చెబుతూ వాపోయారు

మీరు ఎందుకు అధికారులను ప్రశ్నించడం లేదని వారిని ప్రశ్నించిన మెహర్ బాబా నేపథ్యంలో ఈ షీటర్ల ఆవేదన వ్యక్తం చేశారు ఏమనగా తెలిసి తెలియక ఏదో చేసిన గొడవల్లో ఏదో కారణంగా పోలీసు వారు మాపై ఇప్పటికే సస్పెక్టెడ్ గా మమ్ములను సమాజంలో నిలబెట్టారని మరలా ఇక్కడ కూడా మేం ప్రశ్నిస్తే మాపై రానున్న రోజుల్లో ఏం చేస్తారో అని భయభ్రాంతులతో మేము ఏమీ ప్రశ్నించలేని పరిస్థితుల్లో ఉన్నామని సస్పెక్టెడ్ షెటర్లు వాపోయారు. కొంతమంది పాత రౌడీ షీటర్లు కౌన్సిలింగ్ రా పోయినా గాని లేటుగా వచ్చినా గాని పోలీస్ అధికారులు వారిని మాత్రం చుట్టాలుగా మందలిస్తూ ఉన్నారని సస్పెక్టెడ్ షెటర్లు ఈ సందర్భంగా మెహర్ బాబాతో తెలిపారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లకు అధికారులు కౌన్సిలింగ్ ఏమిస్తున్నారని ప్రశ్నించారు కౌన్సిలింగ్ కి రాకుండా ఎగ్గొట్టంటయానికి రాకపోవడం అదే విధంగా సమాజంలో అవినీతి అక్రమాలని వెలికి తీసే జర్నలిస్టులపై మరల గొడవలకి దిగమని గొడవలు పెట్టుకుని వారిని వేధించమని ఈ పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ ఇస్తున్నారా మీరిచ్చే కౌన్సిలింగ్లో ఎక్కడ క్రమశిక్షణ ఉందో తెలపాలని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా ప్రశ్నించారు.

అదేవిధంగా ఎండాకాలం ను వస్తున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ వారు ఈ షెటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చే సమయాన్ని మార్చి అదే విధంగా పోలీస్ స్టేషన్ కి వచ్చే పోయే వారిని కూడా దృష్టిలో పెట్టుకొని వారి దాహతను తీర్చడానికి చల్లని త్రాగునీటిని అందించే విధముగా పై ఉన్నత పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా పై ఉన్నత అధికారులకు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# రూటు మార్చిన మత్తు ముఠాలు : యాప్‌ల ద్వారా డ్రగ్స్ దందా - సెషన్, సిగ్నల్‌లో నగదు లావాదేవీలు



డ్రగ్స్ స్మగ్లింగ్‌లో ముఠాలు కొత్త కొత్త మార్గాలు ఎంచుకుంటున్నాయి. ఫేస్‌బుక్, వాట్సాప్‌లో లావాదేవీలతో పట్టుబడటంతో రూటుమార్చారు. సిగ్నల్, సెషన్ యాప్‌ల ద్వారా లావాదేవీలు కొనసాగిస్తున్నారు. అక్కడ జరిగే చీకటి కార్యకలాపాలు గుర్తించడం పోలీసులకు సవాల్‌గా మారింది.మొబైల్స్ పరిశీలించినపుడు గుట్టురట్టు : గతంలో నైజీరియన్లు, స్థానిక ఏజెంట్లు, డెడ్‌డ్రాప్ పద్ధతిలో సరకు కొనుగోలుదారులకు డ్రగ్స్ అందించేవారు. పోలీసు నిఘా పెరగడంతో ఇప్పుడు యాప్‌లను వేదికగా మలచుకున్నారు. సింథటిక్ డ్రగ్స్, గంజాయిలో 90 శాతం యాప్‌ల్లోనే హైదరాబాద్? నగరానికి చేరుతున్నట్టు గుర్తించారు. ఇతర దేశాల్లోని కొందరు నైజీరియన్లు డ్రగ్స్ స్మగ్లింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లను ఉపయోగిస్తున్నట్టు అంచనాకు వచ్చారు. తాజాగా హైదారాబాద్‌లోని బంజారాహిల్స్, మాదాపూర్, కొంపల్లి ప్రాంతాల్లో పట్టుబడిన మత్తుబాబుల మొబైల్స్ పరిశీలించినపుడు లోగుట్టు వెలుగులోకి వచ్చింది.

ఎంత డబ్బులు పెట్టైనా కొనేందుకు సిద్ధం : వారాంతం వచ్చిందంటే చాలు రిసార్ట్స్, పబ్‌లు, ఫామ్‌హౌస్‌లు పార్టీలతో కళకళలాడుతుంటాయి. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు పార్టీలో మునిగి తేలేందుకు సిల్వర్, గోల్డ్, ప్లాటినం పేర్లతో ఆఫర్లు పెట్టి ఒక్కొక్కరి నుంచి రూ.50,000 నుంచి రూ.లక్షన్నర వరకు వసూలు చేస్తున్నారు. అక్కడ మరింత కిక్ కావాలంటే డ్రగ్స్ రుచి చూపుతున్నారు. ఇప్పటికే మత్తుకు బానిసలు అయిన వారు ఎంత డబ్బులు పెట్టి కొనేందుకైనా సిద్ధమవుతున్నట్టు పోలీసులు వివరించారు. ఈ అవకాశాన్ని ఆధాయంగా మార్చుకునేందుకు సరఫరాకు కొత్త కొత్త మార్గాలు ఎంచుకున్నాయని తెలుస్తోంది.

వివిధ రూపాల్లో కొనుగోలుదారుల చేతికి డ్రగ్స్ : సిగ్నల్, సెషన్ యాప్‌ల్లో జరిగే లావాదేవీలు గోప్యంగా ఉంటాయి. ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు ఎటువంటి షరతులు లేవు. ఎవరి పేరుతోనైనా వాడుకునే వెసులుబాటు ఉండటంతో మత్తు దందాకు వీటిని వేదికగా మలచుకున్నారు. డ్రగ్స్? కొనుగోలు చేసేవారితో స్మగ్లర్లు యాప్‌ల్లో గ్రూపులు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్కరికి ఐడీ, పాస్‌వర్డ్ ఇస్తున్నారు.ఇక్కడ ఛాటింగ్‌తో కావాల్సిన సరకు ఆర్డర్ ఇవ్వవచ్చు. క్రిప్టో కరెన్సీ చెల్లించిన వారికే ఓజీ, గంజాయి, హెరాయిన్, కొకైన్, ఎల్ఎస్‌డీ బ్లాట్స్ ఏది కావాలన్నా నిర్దేశించిన టైంలో చేరవేసేలా నెట్‌వర్క్‌ను సిద్ధం చేసుకున్నారు. ఫుడ్ డెలివరీ బాయ్స్, కొరియర్ పార్సిల్, ఆయుర్వేద, సౌందర్య ఉత్పత్తులు, అత్యవసర మందులు, డిక్షనరీ రూపంలో డ్రగ్స్ కొనుగోలుదారుల చేతికి చేరుతున్నాయి. సరుకు కొన్నవారిని పట్టుకున్నా యాప్‌ల్లో ఎవరి ద్వారా మాల్ వచ్చిందని గుర్తించేందుకు ఆధారాలు ఉండవు. పోలీసులు వివరాలు కోరినా సిగ్నల్, సెషన్ యాప్‌ల నిర్వాహకుల నుంచి స్పందన ఉండదు.

# తిరువూరులో ఇంటి చోరీ కేసును చరవేగంగా చేదించిన తిరువూరు పోలీస్ అధికారులు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,ఏప్రిల్. 13**



తిరువూరు పట్టణంలోని కుమ్మరి బజార్ ప్రాంతంలో జరిగిన ఇంటి చోరీ కేసును తిరువూరు పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడును అదుపులోకి తీసుకున్న తిరువూరు పోలీస్.ఒక అలవాటు నేరస్థుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసు క్రైమ్ నం. 67/2026.గా నమోదు చేసినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.ఇంటి యజమాని కాజా శ్రీహరి రావు కుటుంబంతో హైదరాబాద్‌కు వెళ్లిన సమయంలో, 06/07.04.2026 రాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఇంటి వెనుక తలుపు పగులగొట్టి ఇంటిలోకి ప్రవేశించి సుమారు 30.గ్రాముల బంగారం,2116 గ్రాముల వెండి, రూ.10,000 నగదు మరియు రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్ ( ఏపీ-40 - డి జెడ్ - 4097)ను అపహరించాడు.విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు,ఐపీఎస్ ఆదేశాలపై,రూరల్ డీసీపీ శ్రీ లక్ష్మీ నారాయణ,ఐపీఎస్ పర్యవేక్షణలో.మైలవరం ఏసీపీ వై. ప్రసాదరావు సూచనల మేరకు,సి.ఐ కె.గిరిబాబు ఆధ్వర్యంలో తిరువూరు ఎస్.ఐ శాతకర్ణి మరియు కె.రాజు బృందాలు సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో దర్యాప్తు చేపట్టి తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామానికి చెందిన కందుల సత్యనారాయణ (50) అనే అలవాటు నేరస్థుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. అనంతరం నిందితుడిని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారి ఎదుట ఆధార పరిచినట్లు అధికారులు వెల్లడించారు.

# 'వకీల్‌సాబ్' గుప్పిట్లో వందల ఎకరాల ప్రభుత్వ భూమి!
## - హైడ్రా ఆపరేషన్ అమీన్‌పూర్‌తో వెలుగులోకి

సంగారెడ్డి జిల్లా ఐలాపూర్ తండాలో ప్రభుత్వ భూముల కబ్జాదారుడు ముఖీమ్ బండారాన్ని హైడ్రా బయపెట్టింది. న్యాయవాది ముసుగులో ఉన్న ముఖీమ్ నల్లకోటును అడ్డుపెట్టుకొని 20 ఏళ్లుగా 300 ఎకరాలకుపైగా సర్కారు భూమిని పేదలకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు హైడ్రా గుర్తించింది. ముఖీమ్‌పై నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 19 క్రిమినల్ కేసులున్నాయని తెలిపిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వ భూములు గుట్టుగా విక్రయిస్తూ వందల కోట్లు ఆర్జించినట్లు తెలిపారు.




ముఖీమ్ భూదందాలు బయటపెట్టిన హైడ్రా : సర్కారు భూముల ఆక్రమణలపై దృష్టి సారిస్తూ కొంతకాలంగా ఆపరేషన్ అమీన్‌పూర్ నిర్వహిస్తోన్న హైడ్రా అక్కడి కబ్జాదారుల ఆగడాలకు బుల్డోజర్లతో సమాధానం ఇస్తోంది. ఇప్పటికే అమీన్‌పూర్ పెద్ద చెరువు ఎఫ్?టీఎల్?, బఫర్ జోన్ పరిధిలోని 51 ఎకరాల్లో ఓ ప్రజాప్రతినిధి అక్రమంగా నిర్మించిన షెడ్లను, దుకాణాలను కూల్చివేసిన హైడ్రా కిష్టారెడ్డిపేట, ఐలాపూర్, పటేల్ గూడలోని ఆక్రమణలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఐలాపూర్ తండాలో కబ్జాదారులు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు హద్దురాళ్లు పాతగా రెవెన్యూ అధికారులతో కలిసి వాటిని తొలగించి ఆ భూమిని స్వాధీనం చేసుకుంది. కిష్టారెడ్డిపేట, పటేల్ గూడలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన నివాసాలు, బహుళ అంతస్తుల భవనాలను నేలమట్టం చేసి నాలుగెకరాలు స్వాధీనం చేసుకుంది. తాజాగా అదే ఐలాపూర్ తండాలో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమార్కులకు చిక్కకుండా కాపాడి ఫెన్సింగ్ వేసింది. సర్కారీ భూములపై అజమాయిషి చలాయిస్తూ 300 ఎకరాలకుపైగా పేదలకు విక్రయించి పక్క రాష్ట్రాల్లో ఆస్తులు పోగు చేసుకుంటున్న ఆక్రమణదారుడు ముఖీమ్ భూదందాలను హైడ్రా బయటపెట్టింది.న్యాయవాది ముసుగులో భూదందాలు : ఐలాపూర్ గ్రామ పరిధిలో 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా ఇప్పటికే 400 ఎకరాలకుపైగా భూములు ఆక్రమణకు గురై నిర్మాణాలు వెలిశాయి. మిగిలిన 861 ఎకరాల భూములపై ముఖీమ్ కన్నుపడినట్లు గుర్తించిన హైడ్రా అవి అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్ వేసి కాపాడింది. ఐలాపూర్ సర్కారు భూ ఆక్రమణల్లో ముఖీమ్ కీలక సూత్రధారిగా ఉన్నట్లు తేల్చిన హైడ్రా న్యాయవాది ముసుగులో 20 ఏళ్ల నుంచి భూదందాలు చేస్తున్నట్లు తెలిపింది. లీగల్ నోటీసులు పంపించి స్థానికులను, లే ఔట్ల యజమానులు బెదిరించడం చేస్తున్నాడని ఈ దందా ఐలాపూర్‌లోని తన గెస్ట్ హౌస్ కేంద్రంగానే జరుగుతున్నట్లు గుర్తించింది. నిజాం కాలంలో దివాన్‌గా ఉన్న వ్యక్తి దగ్గర ముఖీమ్ తండ్రి పని చేసేవాడని ఆయనతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 19 ఎకరాల భూమి ముఖీం తండ్రికి సమకూరిందని హైడ్రా తేల్చింది. వాస్తవానికి అదంతా ప్రభుత్వ భూమే అయినప్పటికీ ముఖీం తన తండ్రికి చెందిన 19 ఎకరాల భూమిలోనూ లేఔట్ వేసి అమ్మేసినట్టు నిర్ధారించారు. ఆ 19 ఎకరాలతోపాటు మరో 21 ఎకరాల మేర కబ్జా చేసి 2006లో ఫామ్‌హౌస్ నిర్మించినట్టు హైడ్రా అధికారుల దర్యాప్తులో తేలింది. ఈ మేరకు 2010 నుంచి 2025 వరకు ఉన్న శాటిలైట్ మ్యాప్‌ల ఆధారంగా అక్కడి భూములను పరిశీలించి ముఖీమ్ ఆక్రమణలను స్పష్టంగా వివరించింది.300 ఎకరాలకు పైగా సర్కారు భూమికి ఎసరు : రాజగోపాల్‌నగర్ కాలనీలో ముఖీమ్ విక్రయించిన ప్లాట్లలో కట్టిన ఇళ్లను, దుకాణాల్న 250 వరకు అప్పటి రెవెన్యూ అధికారులు 2023లో కూల్చేశారు. యథాతథ స్థితిని కొనసాగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ తనకున్న పలుకుబడితో ముఖీమ్ మళ్లీ అక్కడ భూములను గజం 10 వేల నుంచి 30 వేల చొప్పున 300 ఎకరాలకుపైగా అమ్మేసి సొమ్ము చేసుకున్నట్లు హైడ్రా తేల్చింది. ఇటీవల సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన క్రిష్టారెడ్డి పేట గ్రామ పంచాయతీ అనుమతులతో ఐలాపూర్‌లోని సర్వే నెం.208లో తన సోదరుడు అజీమ్ పేరుతో అనధికారికంగా ఆరంతస్తుల భవనం నిర్మించాడని దాన్ని అద్దెకు ఇచ్చి కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నట్లు తెలిపింది. ముఖీమ్ అనుచరుల వల్ల పక్కనే ఉన్న రాజగోపాల్ నగర్ లేఔట్ల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు హైడ్రా గుర్తించింది.ఉల్లంఘిస్తూ ప్రభుత్వ భూమితో ఎలాంటి సంబంధం లేకుండా అక్రమంగా భూవిక్రయాలు జరిపిన ముఖీమ్, అతని అనుచరులపై కేసులు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకోనున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

# రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం అథ్లెట్ల సత్తా

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**








తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు విశేష ప్రతిభ కనబర్చారు. మొత్తం 30 మంది క్రీడాకారులు పాల్గొని 24 పతకాలు సాధించారు. ఇందులో 7 బంగారు, 11 రజత, 6 కాంస్య పతకాలు ఉన్నాయి.మొత్తం 74 పాయింట్లతో జిల్లా ఓవరాల్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. మహీధర్ తెలిపారు.బంగారు పతకాలను ఎం. పవన్ (400 మీటర్ల హర్డిల్స్), ఆర్. అభినవ్ నాయక్ (డికాథ్లాన్), ఎం. శ్యామల (జావెలిన్ త్రో), పి. నాగేశ్వరి (5000 మీటర్లు), ఎం. ఇందు (3000 మీటర్లు), ఎస్.కే. రియాజ్ పాషా (షాట్‌పుట్), ఎస్. సోమరాజ్ (ట్రిపుల్ జంప్) సాధించారు.రజత పతకాలను ఆర్. అభినయ్ నాయక్, ఎం. పవన్, పి. హర్షిత, ఎస్. శ్యామల, బి. గణేష్, ఎం. దివ్య, ఆర్. సిరి, ఎం. సింధు, ఎం. ఇందు, ఎం. రాజలక్ష్మి, ఎస్.కే. అమ్రిన్ గెలుచుకున్నారు.కాంస్య పతకాలను పి. హర్షిత, పి. నందిని, ఎస్. అక్షిత, మాధవి, ఎస్.కే. రియాజ్ పాషా, ఎస్. సైలు సాధించారు.పతక విజేతలను కోచ్‌లు పి.నాగేందర్, డి.మల్లికార్జున్, జి. గిరి ప్రసాద్‌తో పాటు జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ గగులోత్ అశోక్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపూర్ రమేష్, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. సారంగపాణి, ఆర్గనైజర్ సెక్రటరీ పి. వెంకటేశ్వర రెడ్డి అభినందించారు.

